**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:109 | volume: 1, Issue:109 | సోమవారం 17 నవంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో...
## రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సందడి



- రామోజీ ఫిల్మ్ సిటీలో ఘనంగా అవార్డు వేడుక...
- తెలంగాణ సీఎం రేవంత్ , ఏపీ సీఎం చంద్రబాబు హాజరు...
- రామోజీ గ్రూప్ సేవలను నేతలు ప్రశంస...

**హైదరాబాద్, 16 నవంబర్** హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే వేదికపై కనిపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ వేడుకకు హాజరై కార్యక్రమాన్ని మరింత వైభవవంతం చేశారు.రామోజీ గ్రూప్ వివిధ రంగాలలో అందిస్తున్న సేవలను సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసించారు. జర్నలిజం, వినోద రంగాల్లో అందిస్తున్న ప్రమాణాలు సమాజానికి ఆదర్శమని అభిప్రాయపడ్డారు. సృజనాత్మకతను ప్రోత్సహించే ఇటువంటి వేదికలు మరింతగా పెరగాలని ఆయన ఆకాంక్షించారు.ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. విశ్వసనీయత, నాణ్యత, సరికొత్త ఆవిష్కరణలతో రామోజీ సంస్థలు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, సినీ–మీడియా రంగ ప్రతినిధులు పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు.

## హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం వద్ద ఎలక్ట్రిక్ కారు కాలిబూడిద



- పార్కింగ్‌లో నిలిపిన కారులో అకస్మాత్తుగా మంటలు...
- మరో కారు పాక్షికంగా దెబ్బతినడంతో కలకలం...
- అగ్నిమాపక సిబ్బంది అరగంట శ్రమించి మంటలను అదుపు...

**హైదరాబాద్, 16–11–2025** నగరంలోని నారాయణగూడ ప్రాంతం ఆదివారం మధ్యాహ్నం ఒక్కసారిగా కలకలం రేగింది. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పార్కింగ్‌లో ఉన్న ఓ ఎలక్ట్రిక్ కారు అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో పరిసర ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. మంటలు బీకరంగా వ్యాపించి కారు పూర్తిగా కాలిపోయింది. మంటల తీవ్రత కారణంగా పక్కనే నిలిపిన మరో కారు పాక్షికంగా దెబ్బతింది. ఈ ఘటనను చూసిన స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో అలర్ట్ అయిన అధికారులు స్థలానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది సుమారు అరగంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. వేడి దెబ్బకు కారులోని బ్యాటరీ భాగాలు పూర్తిగా పగిలిపోయి అగ్ని వేగంగా వ్యాపించినట్లు ఫైర్ అధికారుల ప్రాథమిక అంచనా. మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడడంతో స్టేడియం చుట్టుపక్కల ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. గాంధీనగర్, దోమలగూడ పోలీసు సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి ట్రాఫిక్ మార్గాన్ని సర్దుబాటు చేసి, వాహనాలను ఇతర దారుల వైపు మళ్లించారు. సమయంలో ఎవరూ కారులో లేకపోవడం పెద్ద ప్రమాదాన్ని తప్పించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అయితే ఎలక్ట్రిక్ వాహనాల్లో ఇలాంటి అగ్నిప్రమాదాలు జరగడం వాహనదారుల్లో ఆందోళనను పెంచుతున్నాయి. పార్కింగ్ ప్రాంతాల్లో కూడా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడం భద్రతా ప్రమాణాలను పునర్విమర్శించాల్సిన అవసరాన్ని అధికార వర్గాలు గుర్తిస్తున్నాయి. అగ్నిప్రమాదానికి గల నిజమైన కారణాన్ని నిర్ధారించేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇది సాంకేతిక లోపమా, షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందా లేదా వాహనం బ్యాటరీ వ్యవస్థలో ఏదైనా లోపం వచ్చిందా అనే కోణాల్లో ఫోరెన్సిక్ బృందం పరిశీలన ప్రారంభించింది. పూర్తి వివరాలు ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చిన తర్వాత తెలియనున్నాయని ఒక సీనియర్ అధికారి పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న ఈ తరుణంలో ఇలాంటి ఘటనలు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## తెలంగాణకు తొలి పర్యటనలో
## ఉపరాష్ట్రపతికి ఘన స్వాగతం



- గవర్నర్, సీఎం రెవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ సత్కారం...
- హైదరాబాద్ చేరుకున్న వెంటనే గార్డ్ ఆఫ్ ఆనర్‌తో ప్రత్యేక ఆతిథ్యం...
- రాష్ట్ర నాయకుల సమక్షంలో ఉపరాష్ట్రపతి మొదటి పర్యటన విశేషం...

హైదరాబాద్, నవంబర్ 16 భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ తన తొలి తెలంగాణ పర్యటనలో ఆదివారం హైదరాబాద్‌కు చేరుకోగా రాష్ట్ర ప్రభుత్వ తరఫున ఘన స్వాగతం లభించింది. రాజ్‌భవన్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి ఏ. రెవంత్ రెడ్డి, కేంద్ర హోం వ్యవహారాల శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సహా పలువురు ఉన్నతాధికారులు ఆయనను ఆహ్వానించారు. ఉపరాష్ట్రపతి పర్యటనను పురస్కరించుకొని రాష్ట్ర ప్రోటోకాల్ శాఖ ప్రత్యేక సదుపాయాలు కల్పించింది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న వెంటనే రాధాకృష్ణన్‌కు గార్డ్ ఆఫ్ ఆనర్ అందజేయడం ద్వారా ఆయనకు అధికారిక గౌరవం తెలిపింది. సైనిక దళాలు ఆయన ముందు మార్చ్ పాస్ట్ నిర్వహించగా, ఉపరాష్ట్రపతి దానిని స్వీకరించారు. తెలంగాణకు ఇది ఆయన తొలి పర్యటన కావడంతో రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రతినిధులు ఆయనకు ఇచ్చిన ఆతిథ్యం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంది. రాష్ట్ర అభివృద్ధి, కేంద్ర రాష్ట్ర సమన్వయం, పలు కీలక అంశాలపై ఈ పర్యటనలో చర్చలు జరగనున్నట్లు అధికారులు సూచించారు. రాబోయే కార్యక్రమాల్లో వివిధ రంగాల ప్రతినిధులతో ఉపరాష్ట్రపతి సమావేశం కానున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన రాష్ట్ర రాజకీయ వాతావరణంతో పాటు పరిపాలనా రంగానికి కూడా కీలకంగా ఉందని తెలిసింది. తెలంగాణ కేంద్ర సంబంధాల బలోపేతానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా అధికారులు భావిస్తున్నారు.

## కార్తీక వనసమారాధనల ద్వారా సామాజిక
## ఐక్యత బలపడాలి: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



-సత్తుపల్లి–కొత్తగూడెం ప్రాంతాల్లో పలు వనభోజనాలకు అతిథిగా హాజరు...
-ఆధ్యాత్మికత మన సంస్కృతికి ప్రాణం, కుటుంబ బంధాలకు దృఢత...
-అన్ని వర్గాల సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమని సందేశం...

(ఖమ్మం, నవంబర్ 16) పవిత్ర కార్తీకమాసం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరిగిన పలు వనసమారాధన కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రి  పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రజలను ఆశీర్వదించారు. ఆధ్యాత్మిక నీడలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని పరమశివుడిని ప్రార్థించిన ఆయన, సామాజిక ఐక్యతే ఏ ప్రాంతానికైనా అభివృద్ధికి మూలమని సందేశం ఇచ్చారు.సత్తుపల్లి పట్టణంలోని గౌరీగూడెంలో రెడ్డి సమాజం నిర్వహించిన కార్తీకమాస వనసమారాధనతో కార్యక్రమాలు ప్రారంభమైనాయి. అనంతరం సత్తుపల్లి ఆర్యవైశ్య సంఘం నిర్వహించిన వనసమారాధనలో పాల్గొన్న పొంగులేటి, పెద్దలు యువతతో సత్సంగం నిర్వహించారు. తరువాత కొత్తగూడెం రైటర్ బస్తీలో ఆర్యవైశ్య సంగం నిర్వహించిన వనభోజనంలో పాల్గొని వారికి కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు.తరువాత లక్ష్మీదేవిపల్లి మండలం హేమచంద్రపురంలోని మామిడి తోటలో జరిగిన రెడ్డి సంఘం వనసమారాధనలో పాల్గొన్న ఆయన, ప్రజలతో కలిసి భోజనం చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. వనసమారాధనలు కేవలం పండుగ కార్యక్రమాలు మాత్రమే కాకుండా, కుటుంబ బంధాలను, సామాజిక అనురాగాన్ని బలపరచే విలువైన సందర్భాలని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.కార్తీకమాస వనసమారాధనలు మన సంస్కృతి, సంప్రదాయం, ఆచారాలకు ప్రతీకలని, ఇలా అన్ని వర్గాలు కలిసి పాల్గొనే కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ప్రజల సమిష్టి కృషి, పరస్పర సహకారం ఉన్నప్పుడే ఒక ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని పిలుపునిచ్చారు.

## మీడియా సేవలకు మంత్రి అభినందనలు



**హైదరాబాద్, 16 నవంబర్** ఎక్స్‌పీరియం ఎకో పార్క్‌లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్టు ఫ్యామిలీస్ గెట్ టు గెదర్ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. వార్తా ప్రతినిధుల కుటుంబాలతో కలిసి సన్నిహితంగా గడపడం పట్ల తనకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. మీడియా ప్రతినిధులు ప్రతిరోజూ సామాజిక సమస్యలను నిష్పక్షపాతంగా ప్రజల ముందుకు తీసుకువస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే జర్నలిస్టుల వెనుక నిలబడే కుటుంబ సభ్యుల సహకారాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. జర్నలిస్టుల కృషిని గౌరవిస్తూ, వారి పట్ల కృతజ్ఞత వ్యక్తం చేసిన మంత్రి, భవిష్యత్తులో వారితో కలిసి మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలు చేపట్టాలని సంకల్పబద్ధత వ్యక్తం చేశారు. సమాజంలో అవగాహన పెంపొందించడంలో మీడియా కీలక పాత్రను కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టుల కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో వేదికను అలరించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రెస్ క్లబ్ నిర్వాహకులను మంత్రి అభినందించారు.

## బీసీ రిజర్వేషన్లు అమలు చేయకుండా
### ఎన్నికలకు వెళ్తే రాష్ట్రం అగ్నిగుండంల మారుతుంది



**హైదరాబాద్, 16** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఇంకా అమలు చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. ఖమ్మంలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ అక్కడ అభివృద్ధి కనిపించకపోవడం కాంగ్రెస్ వైఫల్యానికి నిదర్శనమని చెప్పారు. కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలకూ సమాన న్యాయం జరిగిందని గుర్తుచేస్తూ, బీసీ వర్గాల అభ్యున్నతి బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రాముఖ్యత అని వ్యాఖ్యానించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండానే కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని చూస్తే రాష్ట్రం అగ్నిగుండంలా మారుతుందని గౌడ్ హెచ్చరించారు. బీసీలు ఈసారి మోసపోవరు, న్యాయం చేసే వరకు ఉద్యమిస్తారని ఆయన అన్నారు. బీసీ బిల్లు పాస్ అవ్వాలంటే ప్రధాని, రాష్ట్రపతిని కలవాల్సిన అవసరం ఉందని గుర్తు చేస్తూ, బీజేపీ నేతలు దీనిపై మౌనం పాటించడం సిగ్గుచేటు అన్నారు. బీజేపీ ఎంపీలు పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురాకపోవడంతో బీసీ బిల్లుకు న్యాయం జరగడం లేదని ఆరోపించారు. న్యాయం చేయని పార్టీలకు బీసీ వర్గాలు గట్టి గుణపాఠం చెప్తాయని హెచ్చరించారు. బీఆర్ఎస్ బీసీ రిజర్వేషన్ల విషయంలో పూర్తిగా కట్టుబడి ఉందని శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. కులాల ఆధారంగా కాకుండా ఆర్థిక%–%సామాజిక వెనుకబాటుతనం ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయడమే రాష్ట్రాభివృద్ధికి దారి తీస్తుందని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో బీసీలకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున బీసీ దిక్సూచీ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఆరోగ్య సేవలు పటిష్ట పర్యవేక్షణకు కలెక్టరేట్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు



**–మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..**

**చిన్న శంకరంపేటనవంబర్ 16( మన వార్త ప్రతినిధి)**జిల్లావ్యాప్తంగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందే దిశగా వైద్యాధికారులు పనిచేస్తున్నారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.చిన్న శంకరపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాజర పుస్తకాలు, మందులు, స్టాక్ బోర్డులను నిషితంగా పరిశీలించారు. వైద్య సేవలపై రోగులను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ పేదలందరికీ ఉచిత నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని, వైద్యాధికారులు సమయపాలన కచ్చితంగా పాటిస్తూ విధులకు హాజరవుతున్నారని తద్వారా రోగులకు వైద్య సేవలు అందించగలుగుతున్నామన్నారు.జిల్లాలో ఆస్పత్రులు సిబ్బంది మెరుగయ్యాయని తెలిపారు.జిల్లాలో ఉన్న అన్ని ఆసుపత్రులు, వైద్య ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి సీసీటీవీ కెమెరాల ద్వారా మానిటరింగ్ చేస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా వైద్య వృత్తి పేరిట నకిలీలు ఉంటే తట్టరీత్యా శిక్షిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొడిమ్యాలలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు



**కొడిమ్యాల అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి**జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని టీయూడబ్ల్యూజే హెచ్ 143 ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు చొక్కాల మహిపాల్ ఆధ్వర్యంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని వ్యక్తపరిచారు ఈ కార్యక్రమమునకు జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ జర్నలిస్టుల అభ్యున్నతికి ఎల్లవేళలా కృషి చేయాలనీ, యూనియన్ బలోపేతనికి, మనందరి ఐక్యతకు ఎల్లవేళలా ప్రతి సభ్యుడు కృషి చేయాలనీ కోరారు. తదనంతరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చొక్కాల మహిపాల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు వెంటనే మంజూరయ్యేలా హెల్త్ కార్డులు రైల్వే పాసులు అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు బూర్ల రమేష్, కొల్లూరి రవి, ఎండి రఫీ, బర్ల నరేష్, కొండూరి సురేష్, గుండు రాజ్ కుమార్, మొగిలిపాలెం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందచేసిన కోలకాని సత్యం



**కొడిమ్యాల:అక్టోబర్ 16 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల మండలం లోని తిర్మలాపూర్ గ్రామంలో ఇటివల రోడ్డు ప్రమాదంలో కాలుని కోల్పోయిన తైదల దుర్గయ్యను పరామర్శించి వారి కుటుంబానికి రెండువెయ్యిల రూపాయల ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మైసయ్య,గణేష్,రఘు,వినోద్,అంజయ్య,లక్ష్మణ్,హనుమాన్లు,దుర్గేష్,స్వామి,మహేష్,లక్ష్మణ్, మహేష్,కొమురయ్య యాదవ్,లక్ష్మణ్
తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ నాయకులు




**ఎల్కతుర్తి నవంబర్ 16 మన వార్త ప్రతినిధి**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్‌పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దానికి నిరసనగా న్యూఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా సోమవారం జరగనున్న దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనలో పాల్గొనేందుకు ఎల్కతుర్తి ఎమ్మార్పీఎస్ నాయకులు ఢిల్లీకి బయలుదేరారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ ఆదివారం కాజీపేట రైల్వే స్టేషన్ నుండి ఎమ్మార్పీఎస్ కార్యకర్తల బృందంతో కలిసి ప్రయాణం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల కన్వీనర్ అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ ఉన్నత పదవులు ఉన్నత స్థానాలు పొందినా కూడా కులవ్యతిరేక ధోరణులు, కులవ్యవక్ష ఇంకా వెంటాడుతూనే ఉన్నాయని అన్నారు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే సంఘటన అని పేర్కొన్నారు దాడిని నిరసిస్తూ రాజ్యాంగ పరిరక్షణ కోరుతూ దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమానికి తమ వంతు మద్దతు తెలుపుతూ ఢిల్లీ ప్రదర్శనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఢిల్లీకి బయలుదేరిన వారిలో ఎమ్మార్పీఎస్ (కో– కోఆర్డినేటర్ )బొంకూరి కార్తీక్ మాదిగ,ఎమ్మార్పీఎస్ నాయకులు చిలుముల రమేష్ మాదిగ అడ్డూరి శ్రీకాంత్ మాదిగ, అడ్డూరి నవీన్ మాదిగ,అడ్డూరి ప్రశాంత్ మాదిగ,గాంగరపు రాజు మాదిగ,మైస ప్రశాంత్ మాదిగ, శనిగరపు వంశీ మాదిగ,బొంకూరి రాజేష్ మాదిగ,క్రాంతిమాదిగ తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర కీలకం



**–జర్నలిజం ప్రజాస్వామ్యానికి అద్దం..**

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 16. (మన వార్త ప్రతినిధి).**

ప్రజాస్వామ్యంలో ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువబడే పాత్రికేయరంగం సమాజ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు ఐ. ప్రభాకర్ పేర్కొన్నారు. జాతీయ జర్నలిజం దినోత్సవం సందర్భంగా ఇచ్చిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఆధునిక ప్రపంచంలో జర్నలిస్టులు ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి, వాటి పరిష్కారానికి దిశానిర్దేశం చేసే శక్తివంతమైన భూమిక పోషిస్తున్నారని అన్నారు. వ్యవస్థల్లో పారదర్శకత, జవాబుదారితనం నెలకొనేలా జర్నలిస్టులు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. జర్నలిస్టులు కేవలం వార్తలను అందించడమే కాకుండా, సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఆరోగ్య, సాంకేతిక రంగాల్లో చైతన్యం కలిగించే బాధ్యత వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం పనితీరును నిరంతరం పరిశీలిస్తూ, అర్హులైన వారికి పథకాలు చేరేలా వాచ్‌డాగ్‌గా పని చేయడం జర్నలిస్టుల ధర్మమని అన్నారు. బాధ్యతాయుత పాత్రికేయతే సమాజ అభివృద్ధికి బాటలు వేస్తుందని, ఈ రంగం భవిష్యత్తు మరింత ఉజ్వలమవుతుందనే విశ్వాసం వ్యక్తం చేశారు.

# వన భోజనాలతో ఐక్యత, స్నేహభావం

**–ఆర్యవైశ్య వనభోజన మహోత్సవ కార్యక్రమంలో పసుమర్తి చంద్రావు..**

**మధిర,నవంబర్ 16(మన వార్త):**కార్తీక మాస వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందని ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రావు అన్నారు.ఆదివారం మధిర మండలంలోని ఆత్కూర్ గ్రామ సమీపంలో అబ్బూరి మామిడి తోటలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య వనసమారాధన సామూహిక వనభోజనాల కార్యక్రమాలకు ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పసుమర్తి చంద్రావు మాట్లాడుతూ,ఆర్య వైశ్యులు కార్తీక మాస వనభోజన మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు.కార్తీక మాస వనభోజన మహోత్సవాల ద్వారా ఆధ్యాత్మిక భావాలు, సోదర భావాలు పెంపొందుతాయని,ఒకే చోట చేరి సామూహిక భోజనాలు చేయడం అభినందనీయమన్నారు.సామాజిక సేవా రంగాల్లో ఆర్యవైశ్యులు అగ్రస్థానంలో నిలిచి అందరికి ఆదర్శంగా ఉండాలన్నారు.పూర్వం నుంచి సమాజ శ్రేయస్సు కోసం వనభోజన మహోత్సవాలు ఆచారంగా నిర్వహిస్తున్నారని,ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఆర్యవైశ్య సంఘ సభ్యులను అభినందించి ప్రజలందరికీ కార్తీక మాస శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఖమ్మం జిల్లా ఇన్చార్జి గ్రంధి ప్రవీణ్,పల్లపోతు ప్రసాదరావు,మిరియాల వెంకటరమణ గుప్తా,కోన జనార్ధన రావు,రంగా అప్పారావు,రంగా హనుమంతరావు,దేవిశెట్టి రంగారావు,రంగా శ్రీనివాసరావు,కుంచం కృష్ణారావు,డోకుపర్తి సత్యంబాబు,వంగవీటి రాజశేఖర్, దాచేపల్లి రాము,చలువాది శ్రీనివాసరావు,వనమా కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఓల్డ్ ఆల్వాల్ బండ బస్తీలో అనాధ వృద్ధురాలికి అండగా నిలిచిన బిఆర్ఎస్ నాయకులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 16 మన వార్త** :అల్వాల్ 134 డివిజన్‌లోని ఓల్డ్ ఆల్వాల్ బండ బస్తీలో నివసిస్తున్న అనాధ పేద వృద్ధ దంపతుల పరిస్థితి స్థానికంగా దిగ్భ్రాంతిని కలిగించింది. కుటుంబం దారిద్ర్యంతో బాధపడుతుండగా, ఇటీవల ఆ వృద్ధురాలి భర్త మరణించడంతో వారి దుస్థితి మరింత విషాదకరంగా మారింది. అంత్యక్రియలు చేయడానికి కూడ కనీస సహాయం లేక, ఒంటరి వృద్ధురాలు ఆవేదనలో మునిగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకుడు బండ బస్తి అరుణ్ వెంటనే ముందుకు వచ్చి సరైన సహాయం అందించారు. ఆయనతో పాటు 134 డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పూర్తి సహకారంతో, వృద్ధురాలి భర్తకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించే బాధ్యతను తమే భుజాన వేసుకున్నారు.సమాజంలో ఎవరూ అడగని ఈ వృద్ధురాలికి“నేను ఉన్నాను,అని భరోసా ఇచ్చి, అంత్యక్రియ కార్యక్రమాన్ని పూర్తిగా చేపట్టి నిర్వహించిన అరుణ్ సేవాభావం స్థానికుల ప్రశంసలు అందుకుంది.ప్రజలకు అండగా, సంక్షేమానికి తోడుగా నిలబడే ఇలాంటి సామాజిక సేవలు బండ బస్తి ప్రాంతంలో మానవత్వపు వెలుగులను చాటుతున్నాయి.

# జ్యోతి నగర్‌లో అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 16 మన వార్త** :మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం డివిజన్‌లోని సెలెక్ట్ టాకీస్ సమీపంలోని జ్యోతి నగర్లో, కృష్ణ గౌడ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఎమ్మెల్యే అయ్యప్ప స్వామి ఆశీర్వాదాల కోసం ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు అభివందనం తెలియజేశారు. అయ్యప్ప భక్తుల భక్తి, నియమాచారాలు మరియు కట్టుదిట్టమైన శరణం దీక్ష పట్ల ఆయన ప్రశంసలు వ్యక్తం చేశారు. భక్తుల నిబద్ధత సమాజంలో ఆధ్యాత్మిక శాంతి, ఐక్యతకు మార్గం చూపుతుందని అన్నారు.ఈ మహోత్సవంలో పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక భక్తులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల కోకిలారావాలు, అయ్యప్ప సన్నిధి నామస్మరణలతో ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణంతో మారుమోగింది.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు ఎమ్మెల్యే సాన్నిధ్యం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, తమ దేవస్థాన కార్యక్రమాలకు అందిస్తున్న సహకారం పై కృతజ్ఞతలు తెలిపారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదంలో అనాథలైన చిన్నారులకు ఆర్థిక సహాయం

**చేవెళ్ల: నవంబర్ 16 మన వార్త ప్రతినిధి.**

**–చేవెళ్ల న్యూస్ గ్రూప్ చేత 4,02,100 రూపాయల సహాయం..**

చేవెళ్ల మండలంలో జరిగిన బస్సు రోడ్డు ప్రమాదం గ్రామాన్ని మాత్రమే కాదు, మొత్తం ప్రాంతాన్నే విషాదంలో ముంచేసింది. ఆ దుర్ఘటనలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల పరిస్థితిపై స్థానికులు, ప్రజాసంఘాలు తీవ్ర వ్యథ వ్యక్తం చేస్తున్న సందర్భంలోసామాజిక బాధ్యతను మరవకుండా చేవెళ్ల న్యూస్ గ్రూప్ పెద్ద మనసుతో ముందుకొచ్చింది. విపత్తు సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవాలనే ధ్యేయంతో న్యూస్ గ్రూప్ ప్రతినిధులు ప్రత్యేకంగా నిధులు సేకరించి మొత్తం ?4,02,100 (నాలుగు లక్షల రెండు వేల ఒక్క వంద రూపాయలు) ను చిన్నారుల భవిష్యత్తు కోసం అందజేశారు. ఈ ఆర్థిక సహాయం చిన్నారుల విద్య, భద్రత, భవిష్యత్ అవసరాలకు వినియోగించబడేలా పర్యవేక్షణ చేపట్టనున్నారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు రాఘవేందర్, మహేష్, శ్రీనివాస్, శ్రావణ్, పూర్ణచందర్, రాజు తదితరులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్‌తో పాటు గ్రామస్తులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై, న్యూస్ గ్రూప్ చేసిన ఈ మానవతా సేవను అభినందించారు. నాయకులు, మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాలు అనేక కుటుంబాలను చీల్చి చెదరగొడుతున్నప్పటికీ, సమాజంలో ఇలాంటి సహాయకచర్యలు అంధకారంలో వెలుగులాంటివని తెలిపారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల భవిష్యత్తు క్షీణించకుండా, వారు ధైర్యంగా ముందుకు సాగేందుకు సమాజం మొత్తం కలిసి నిలబడాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు, సర్పంచ్ మాట్లాడుతూ..చిన్నారుల కోసం చేసిన ఈ ఆర్థిక సహాయం అమూల్యమని, వారి జీవితాల్లో కొత్త ఆశ వెలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవడంలో ముందుండిన మీడియా ప్రతినిధులు, న్యూస్ గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా “మనమంతా ఒకటే – మనుషుల పట్ల మనిషి బాధ్యత” అనే నమ్మకాన్ని మళ్లీ గుర్తు చేసిన చేవెళ్ల న్యూస్ గ్రూప్ చర్య సామాజిక వర్గాల్లో ప్రశంసలు అందుకుంటోంది.



# బిజిగిరిషరీఫ్ గ్రామంలో వైద్య శిబిరం..



**జమ్మికుంట, నవంబర్ 16( మన వార్త ప్రతినిధి):**పట్టణ,గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రజాదరణ పొందిన పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి యాజమాన్యం ఆదివారం బిజిగిరిషరీఫ్ గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉడుగుల సురేష్,డాక్టర్ ఉడుగుల అనిత,డాక్టర్ కామిషెట్టి కిషోర్ కుమార్,డాక్టర్ ముష సురేష్,డాక్టర్ ముషం ప్రణిత గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.శిబిరంలో గ్రామ ప్రజలు వైద్య పరీక్షలు చేసుకొని విశేష స్పందన తెలిపారు.గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి ప్రజలకు పరీక్షలు చేసిన సంజీవని ఆసుపత్రి వైద్యులకు రాచపల్లి రాజకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా నడవలేని గ్రామ ప్రజలను ఉచితంగా ఆటోల ద్వారా వైద్య శిబిరానికి తరలించిన ఎర్ర రమేష్, మాడిషెట్టి రమేష్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా వాయిల రాజ్ కుమార్ నియామకం



**కరీంనగర్, నవంబర్ 16( మన వార్త ప్రతినిధి):**బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన వాయిల రాజ్ కుమార్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ నియామక పత్రం అందజేశారు. ఈ నియమకానికి సహకరించిన బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వాయిల రాజ్ కుమార్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి మరియు బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని బీసీ పథకాలు ఎలా అమలు చేసుకోవాలని ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని, బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తూ పోరాటాలకు సంసిద్ధంగా ఉన్నామని తెలిపారు.

## కార్తీక మాస వన భోజనాలలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ నవంబర్ 16 ( మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం గ్రామంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్య వైశ్య మిత్ర మండలి వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్తిక మాస వన భోజనాలల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు..నిర్వాహకులకు శుభాకాంక్ష తెలిపారు.. అనంతరం ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ప్రభుత్వ విప్ కు ఆలయ అర్చకులు వేదో ఆశీర్వచనం అందించారు.స్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో ఉండాలని విప్ వేడుకొన్నారు..

## మంత్రి వాకిటి శ్రీహరిని కలిసిన అనిల్ రెడ్డి




**గజ్వేల్ నవంబర్ 16 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ,పాడిపరిశ్రమాబివృద్ధి,మత్స,క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాకిటి శ్రీహరి చాలా ఆప్యాయంగా మాట్లాడి ,శాలువతో సత్కరించి యువజన కాంగ్రెస్ సేవలు కాంగ్రెస్ పార్టీకి అత్యంత కీలకం అని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుంది అని మంత్రి సూచించారు.అని రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం కావాలని సూచించారని అన్నారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు మహబూబ్,ప్రభుదాస్,నితిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేతి కైలాసం సేవలు అభినందనీయం

**- వంగపల్లి అంజయ్య స్వామి..**

**-సిద్దిపేట ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నేతి కైలాసం కు ఘన సన్మానం..**



**గజ్వేల్ నవంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన సిద్దిపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన ప్రముఖ సంఘ సేవకులు ఆర్యవైశ్య నాయకుడు నేతి శ్రీనివాస్ ను ఆదివారం సిద్దిపేట లో వారి నివాసంలో కలిసి అభినందనలు తెలిపిన ఆధ్యాత్మిక వేత్త వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన నేతి శ్రీనివాస్ ను అభినందించి శాలువాతో సత్కరించి యాదగిరిగుట్ట లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని ఆర్యవైశ్య సంఘానికి విశేష సేవలు అందించి అందరికీ అందుబాటులో ఉంటూ మంచి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా ఎలుక రామస్వామి...



**ఇల్లంతకుంట,నవంబర్ 16 (మన వార్త ప్రతినిధి)**ఇల్లంతకుంట మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన ఎలుక రామస్వామిని కాంగ్రెస్ పార్టీ ఇల్లంతకుంట మండల ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు రామస్వామికి నియామకపత్రాన్ని భాస్కర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎలుక రామస్వామి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్,ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,అలాగే కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.మండలంలోని గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం కట్టుదిట్టంగా పనిచేస్తానని తెలియజేశారు.

# కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు వేగంగా జరగాలి కలెక్టర్

**-అక్రమాలకు తావు లేకుండా ధాన్యం కొనుగోలు ...**

**- రైతుల నుండి 1,19,461.560 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు...**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**

**చిన్న శంకరంపేట నవంబర్ 16( మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట్ మండలంలోని అంబాజీపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరుగుతుందో లేదో స్వయంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాహుల్ మాట్లాడుతూ, కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు వేగంగా జరగాలని గత సంవత్సరం ఇదే నెలలో 11,865 మంది రైతుల నుంచి 68,669.640 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా..ప్రస్తుత సీజన్ కి... ఇప్పటివరకు 27,993 మంది రైతుల నుండి 1,19,461.560 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు.రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కింద ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని, తేమ శాతం నిర్దేశిత ప్రమాణాలకు లోబడి ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ధాన్యం తూకాలు సక్రమంగా జరుగుతున్నాయా, గోదాముల్లో నిల్వలు గన్ని బ్యాగ్ లు పూర్తిగా ఉన్నాయన్నారు.అధికారులు రైతులకు సకాలంలో చెల్లింపులు జరగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక వనభోజన మహోత్సవం




**గజ్వేల్ నవంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో గజ్వేల్ కిమ్స్ హాస్పిటల్ శివకుమార్ శ్రీలత దంపతుల సౌజన్యం తో కార్తీక మాసం వనభోజన మహోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు, ధూప దీప నైవేద్యం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బ్రాహ్మణ సేవా వాహిని సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షులు శేషం శ్రీనివాసా చార్యులు మాట్లాడుతూ అందరికీ శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షిస్తూ కార్తీకమాసం పురస్కరించుకొని గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గోపూజ, ధాత్రి నారాయణ కళ్యాణం,వివిధ పూజలు నిర్వహించి అనంతరం కార్తీక వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, టి ఎం డి లక్ష్మణ్, డాక్టర్ నరేష్ బాబు,నంగునూరి సత్యనారాయణ, ఉప్పల రమేష్, అత్తెల్లి కిషన్,రుక్మయ్య అయిత సత్యనారాయణ, జె శ్రీనివాస్, గుంటుకు మల్లేశం, ఎన్ బి ప్రభాకర్, కైలాస ప్రశాంత్, దొంతుల సత్యనారాయణ,జె రాజనారాయణ,,మడిపెడిగే గాలయ్య, నేతి కృష్ణమూర్తి, మందాల తిరుపతి రెడ్డి,మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య

**-మృతుని కుటుంబాన్ని పరామర్శించిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య....**

**ములుగు నవంబర్16 మన వార్త ప్రతినిధి** ములుగు మండలం రాయినిగూడెం గ్రామానికి చెందిన వజ్జ కృష్ణయ్య( టీచర్) ఇటీవలే గుండెపోటుతో మరణించగా వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటుందని తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి స్త్రీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క కుమారుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా సూర్య కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి దేవేందర్ రావు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి దేవరనేని నేపాల్ రావు, నాంపల్లి సుమన్, కన్నబోయిన తిరుపతి, కాసర్ల రాజు, అప్పిడి మైపాల్ రెడ్డి, కర్నె రతన్ మంకిడి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లంతకుంటలో డబుల్ రూమ్ ఇళ్లపై మాజీ ఎమ్మెల్యే ఫైర్

**ఇల్లంతకుంట,నవంబర్ 16 (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీపై ఉద్రిక్తత చెలరేగింది.అర్హులైన గూడులేని పేదలను విస్మరించి అనర్హులకు ఇళ్లు కేటాయించారన్న ఆరోపణలతో మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ స్పందించారు.జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,బీఆర్ఎస్ నాయకులతో కలిసి కాలనీని పరిశీలించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్ల కాలనీకి విద్యుత్,మంచినీరు,డ్రైనేజీ వంటి వసతులు లేకపోయినా,స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రైతువేదికలో తొందరపడి పట్టాలు పంపిణీ చేసిన విధానం ప్రజలకు అన్యాయంగా,అర్థం కాని నిర్ణయంగా అనిపిస్తుందన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామసభలు నిర్వహించి అర్హులను పారదర్శకంగా ఎంపిక చేశామని గుర్తుచేశారు.ఇప్పుడు అర్హులను తొలగించి అనర్హులకు ఇళ్లు ఇవ్వడం ప్రజల్లో అసంతృప్తికి దారితీస్తోందని తెలిపారు.అతను వివరించడంతో..తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే ఇల్లంతకుంటలో సీసీ రోడ్లు,డ్రైనేజీ నిర్మాణాలకు నిధులు తెప్పించానని చెప్పారు.ఇల్లంతకుంట,పొత్తూరు,కందికట్కూర్,పెద్దలింగాపూర్,ఓబులాపురం గ్రామాల్లో డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి అవసరమైన వసతులు కల్పించామని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే ఇళ్ల కాలనీని ఒక్కసారి కూడా ప్రత్యక్షంగా చూసుకోకుండా పట్టాలు ఇచ్చేయడం పేదల సమస్యలకు దూరమై తీసుకున్న నిర్ణయమని విమర్శించారు.కరీంనగర్ నుంచి కొందరికి,కాంగ్రెస్ నాయకుల ఇళ్లలో పనిచేసేవారికి ఇళ్లు కేటాయించారన్న ఆరోపణలు స్థానికుల మధ్య చర్చనీయాంశంగా మారాయని పేర్కొన్నారు."మొత్తం 42 ఇళ్లలో ఆరుగురికి..అనర్హులకు ఇళ్లు ఇచ్చారు అని తెలిపారు".ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దర్యాప్తు చేసి నిజమైన..ఇల్లులేని పేదలకు ఇళ్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే కాలనీలో విద్యుత్,నీటి,డ్రైనేజీ వంటి మౌలిక వసతులు తక్షణం కల్పించాలని కోరారు.డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద రిబ్బన్ కట్ చేయకుండా రైతువేదికలో పట్టాలు ఎందుకు ఇచ్చారో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సమాధానం చెప్పాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య యాదవ్,మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు చేరుకుపెల్లి రాజిరెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గొడుగు తిరుపతి,మాజీ ఉపసర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు ఎండి.సాదుల్,మల్లెంకి శ్రీనివాస్,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కూనబోయిన రఘు,ఆరే కొమురయ్య,ర్యాగటి రమేష్,సావనపల్లి అనీల్,రాయులు యాదవ్,ప్రశాంత్ రెడ్డి,తిరుపతి రెడ్డి,కార్తీక్,అంతగిరి భాస్కర్,ప్రశాంతు,శంకర్ లింగం తదితరులు పాల్గొన్నారు.



## ఆధునిక యంత్రాలతో వ్యవసాయం మరింత లాభసాటి..

**-ఇన్చార్జి ప్రణవ్...**

**-డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయం ప్రారంభం...**

**జమ్మికుంట, నవంబర్ 16( మన వార్త ప్రతినిధి)**ఆధునిక కాలంలో రైతులకు డ్రోన్ స్ప్రే పై అవగాహన కల్పించి,వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా తీర్చిదిద్దాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం జమ్మికుంట పట్టణంలోని డ్రోన్ స్ప్రే నూతన కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా డ్రోన్ స్ప్రే వలన కలిగే లాభాలు,రైతుకు ఏ విధంగా వీటి వాడకం వల్ల ఉపయోగం కలుగుతుందో తెలియజేయాలని నిర్వహుకుణ్ణి కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని,ఇలాంటి ఆధునిక యంత్రాలతో రైతులకు మరింత లాభసాటిగా చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## ఎస్ కె టీ గ్రూప్స్ వారి కార్తీక మాస వన సమారాధన..

**-లక్కీ డ్రా నిర్వహించిన ఎస్ కె టి గ్రూప్స్...**

**-బహుమతులు అందజేసిన మంత్రి పొంగులేటి ఎమ్మెల్యే కూనంనేని...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 16( మన వార్తా ప్రతినిధి )**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం భద్రాచలం మణుగూరులలో జరుగుతున్న కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం లో భాగంగా ఎస్ కె టీ గ్రూప్స్ వారి ఎస్ కె టీ కనస్ట్రక్షన్స్ , ఎస్ కె టీ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి ఆధ్వర్యంలో కార్తీక మాస వన సమారాధన కి హాజరైన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించారు. లక్కీ డ్రా లో విజేతలైన మహిళలకు మొదటి బహుమతిగా 30 గ్రాముల వెండి, రెండవ బహుమతిగా 20 గ్రాముల వెండి, మూడోవ బహుమతిగా 10 గ్రాముల వెండి బహుకరించారు. ఈ కార్యక్రమం లో హాజరైన మహిళలందరికీ బ్యాగులు అందజేశారు. కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం లో జరుగుతున్న ఆర్య వైశ్య, కమ్మ, మున్నూరుకాపు కార్తీక మాస వన సమారాధన కార్యక్రమాల్లో ఎస్ కె టి గ్రూప్స్ వారు ఈ లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలందిరిని ఉతేజపరిచారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు విచ్చేసి లక్కీ డ్రా లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్య వైశ్య ప్రముఖులు ఎస్ కె టీ గ్రూప్స్ అధినేత దోసపాటి వెంకటేశ్వర రావు, దోసపాటి రాము, దోసపాటి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.




## గంగమ్మ దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

**చిన్నశంకరంపేట నవంబర్ 16 (మన వార్త ప్రతినిధి)**చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని బెస్త సంఘం ఆధ్వర్యంలో ఎన్నారై, కంజర్ల చంద్రశేఖర్ తన సొంత డబ్బులతో ఆలయ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ బెస్త సంఘం సభ్యులు ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. వారి కోరిక మేరకు బెస్త సంఘం సభ్యులతో కలిసి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. వారి కోరిక మేరకు గుడి నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాభివృద్ధికి ఎల్లవేళలా తోడుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, జాల రవికుమార్, స్వామి, శ్రీమన్ తో పాటు బెస్త సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలి

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల..**

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా నవంబర్ 16 (మనవార్త ప్రతినిధి)**

మున్నూరు కాపు కులస్తులు ఐక్యతగాఉంటూఅన్నిరంగాల్లోముందుండాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.కార్తీకమాస వన సమారాధన.సందర్భంగా ఆదివారం పాల్వంచ మున్నూరు కాపు సంక్షేమ సంఘం,భద్రాచలం డివిజన్ కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్తీక మాసం వనభోజనాల కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కులస్తులు అధిక సంఖ్యలో ఉన్నారని,వారు రాజకీయంగా, సామాజికంగా,ఆర్థికంగా, ముందుండాలన్నారు.మున్నూరు కాపు కులస్తులు ఎలాంటి అభిప్రాయ బేధాలు లేకుండా కుల సభ్యుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్తీక వన సమారాధన ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.




## మృతుల కుటుంబాలను పరామర్శించిన టబిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతి రెడ్డి

**నిజాంపేట నవంబర్ 16( మన వార్త ప్రతినిధి )**నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్న గారి లాల గౌడ్(53)కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంటారెడ్డి తిరుపతిరెడ్డి,హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బోడపట్ల మల్లేశం తండ్రి బుడపట్లఎర్ర మల్లయ్య(80) అనారోగ్యంతో మరణించడం జరిగింది.అలాగే నగరం గ్రామానికి చెందిన సురేష్,కు కరెంట్ షాక్ గాయలైన ఆయ నను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు.కల్వకుంట కు చెందిన నేరోళ్ళ బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కొండల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ చింతల స్వామి,మావురంరాజు, నరేందర్ నాయక్,సుభాష్ నాయక్, ఎల్లం యాదవ్,దుర్గయ్య,శివ, మంగలినర్సింలు,రాజు నాయక్,మహేష్,రాజు, అంజయ్య,లింగం,రెడ్డిశెట్టి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాల అందజేత.నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో పని చేయాలని సూచన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 16( మన వార్త ప్రతినిధి)**కొత్తగూడెం క్లబ్ నందు జరిగిన మెగా జాబ్ మేళ కార్యక్రమం లో సింగరేణి సంస్థలో పనిచేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన సింగరేణి మాజీ ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియమకాలలో భాగముగా 374 మంది అభ్యర్థులకు కారుణ్యనియామక పత్రాలను అందజేశారు. కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివ రావు సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ లు ముఖ్యఅతిధిలుగా హాజరై అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భముగా సంస్థ ఛైర్మన్ %ఁ% మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వం ఆదేశాల మేరకు సింగరేణిలో 2,165 ప్రత్యక్ష ఉద్యోగాలు భర్తీ చేసి రాష్ట్ర ముఖ్య మంత్రి , ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది అని అదే విధంగా, మరొక 374 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు అందజేస్తున్నాం అని, సంస్థలో చేరే సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అదృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు.సింగరేణి ఉద్యోగుల కోసం 1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా పథకం అమలు చేసి, ఇప్ప టికే 34 మందికి దాదాపు 30 కోట్ల బీమా సొమ్ము చెల్లించి వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించటం జరినది అని, కారుణ్య నియామకాల్లో వారసుల గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచి, దాదాపు 200 మంది కుటుంబాలకు లబ్ది చేకూరినది అని తెలిపారు.కొత్తగూడెం శాశన సభ్యులు కునంనేని సాంబ శివ రావు మాట్లాడుతూ136 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ లో ఉద్యోగం రావటం చాలాసంతోషం అని, అలాంటి క్రమం తప్పకుండా పనిచేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు.ఈ కార్యక్రముంలో కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబ శివ రావు సంస్థ ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ (ఆపరేషన్) ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్( ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కె వెంకటేశ్వర్లు, డైరక్టర్ (పా) గౌతమ్ పోట్రు, ఐఏఎస్, కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ , భద్రాద్రి జిల్లా ఎస్పి రోహిత్ రాజ్,గుర్తింపు సంఘం ఏఐటియూసి ప్రెసిడెంట్ వాసిరెడ్డి సీతారామయ్య , ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియూసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.శాలేమ్ రాజు, జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) (ఈఈ సెల్)ఆర్సి ఏజేఎం మురళీధర్, ఇతర అధికారులు రాజకీయ, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి పలువురు ఆసరా...



**నిజాంపేట నవంబర్ 16( మన వార్త ప్రతినిధి )**నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాసుల బాధ రేణుక కీర్తిశేషులు ఎల్లయ్య,ల కుమార్తె శ్రేయ వివాహానికి పంజామహేందర్ పుస్తే మట్టెలు, చల్మేటి నరేందర్ 10వేలు, కంటారెడ్డి తిరుపతిరెడ్డి,5వేలు కొమ్మటసొమ్మ బాబు5వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలోని కొందరు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. వారి కుటుంబానికి అండగా నిలిచిన గ్రామస్తులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిజాంపేట మండల కేంద్రంలో బస్ స్టాండ్ కోసం 20 గుంటల భూమి దానం



**-35 సంవత్సరాల నుండి బస్టాండ్ మంజూరు చేయలేదు..**

**-బస్టాండ్ కట్టించండి లేదా నా భూమి నేను వాపస్ తీసుకుంటాను...**

**నిజాంపేట నవంబర్ 16 ( మన వార్త ప్రతినిధి )**గ్రామ ప్రజల కోరిక మేరకు ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిజాంపేట నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలంటే బస్టాండ్ లేక ఎంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని బస్టాండ్ ఆర్టీసీ అధికారులు కట్టించినట్లయితే ప్రయాణికుల ఇబ్బందులు దూరమవుతాయని చదువుకునే విద్యార్థులకు కూడా ఎంతో సులభంగా ఉంటుందనే దృష్టితోనే మెదక్ జిల్లా ఆర్టిసి అధికారులకు 20 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని మండల కేంద్రానికి చెందిన చిన్నపైడి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నిజాంపేట గ్రామస్తులకు రోడ్డుమీద నిలవడానికి నీడ లేక వర్షంలో తడుస్తూ ఎండలో నిలబడుతూ ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే దృష్టితో ఆర్టీసీ అధికారులకు నా యొక్క సొంత పట్టా భూమిని ఆర్టీసీ అధికారులకు రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందని ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము కాని అధికారులు కానీ నిజాంపేట గ్రామంలో బస్టాండ్ కట్టించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 35 సంవత్సరాల నుండి 20 గుంటల భూమి ఆర్టీసీ అధికారుల పేరు మీదనే ఉన్నదని 6 నెలల క్రితం బస్టాండ్ స్థలం చుట్టూ ప్రహరీ గోడ ఆర్టీసీ అధికారులు కట్టించడం జరిగిందని ఇప్పటివరకు బస్టాండ్ ఊసే ఎత్తడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వము 10 సంవత్సరాలు కాలయాపన చేసింది కానీ ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతున్నందున ఈ ప్రభుత్వంలోనైనా మండల కేంద్రంలో బస్టాండు మంజూరు చేసి కట్టించాలని లేనియెడల అట్టి స్థలాన్ని నేను తిరిగి స్వాధీనం చేసుకుంటానని అన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లలో మాలలకు అన్యాయం




**-మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి...**

**గజ్వేల్ నవంబర్ 16 మన వార్త ప్రతినిది.** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసిన తర్వాత జరిగిన అన్యాయం మాల మహానాడు రాష్ట్ర యువజన కార్యదర్శి నీరుడి స్వామి మాట్లాడుతూ ఆరు నెలలుగా అన్ని నోటిఫికేషన్లో సొంత కులం మాలలకు జరుగుతున్న అన్యాయం పై నోరు విప్పని, మాలల తరపున ప్రతినిధులు: స్పీకర్, డిప్యూటీ సీఎం,మంత్రి, ఇద్దరు ఎంపీలు, 9మంది ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ, చాలామంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న మాల నాయకులారా...మీరు మాలలకు జరుగుతున్న అన్యాయం రోస్టర్ విధానాన్ని సవరించి రిజర్వేషన్లు రెండు శాతం పెంచాలని మీరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చెయ్యాలని డిమాండ్ చేస్తూ వర్గీకరణ జరిగేటప్పుడు నోరు విప్పకపోవడం వల్ల మన జాతికి తీవ్ర అన్యాయం జరిగింది. మాల విద్యార్థి, ఉపాధి రంగాల్లో, నిరుద్యోగులకు ఉద్యోగ రంగంలో,ఉద్యోగస్తులకు ప్రమోషన్లు అన్యాయం,జరుగుతుంది. నిన్న వచ్చిన తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నోటిఫికేషన్ లో గ్రూప్ త్రీ లో ఉన్న మాల,25 కులాలకు జీరో(0 )పోస్ట్ లు మాలలకు గుండు సున్న, ఆరు నెలలుగా అన్ని నోటిఫికేషన్లు అన్యాయం జరుగుతున్న తెలంగాణ మాల మేధావులు, అన్ని పార్టీలలో ఉన్న అనుబంధం ఉన్న మాల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, టీం ఉద్యోగస్తులు, కొత్తగా పెట్టిన రిటైర్డ్ ఉద్యోగస్తుల సంఘాలు.మీ భవిష్యత్తు తరాల కోసం , ఆలోచించడం లేదు, అన్యాయంపై కనీసం చర్చ కూడా చేయలేదు, ఇప్పుడైనా చర్చించండి, ఆలోచించండి, కులం తరఫున మాట్లాడండి, మీరు వెళ్లే రాజకీయ నాయకులతో విషయాన్ని అర్థం చేయించండి, దీనిపైన ఉద్యమించే వారికి గైడ్ చేయండి, మనకు జరిగిన, జరుగుతున్న అన్యాయంపై ఉద్యమించే సమయం ఆసన్నమైంది, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పినట్లు: “హక్కులకై బిక్ష మెత్తకండి పోరాడి సాధించు కుందామని చెప్పారు.. మీరు మాలల ప్రజల తరఫున ఉద్యమిస్తారో... మీ వ్యక్తిగత ప్రమోషన్ల కోసం, ట్రాన్స్ఫర్ ల కోసం,కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఉంటారో...మీ భవిష్యత్ తరాల కోసం..తేల్చుకోవాల్సిందిగా కోరుతున్నాం.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో నాటకాలు ఆడుతున్న ఈ దేశంలో ఎక్కడా లేని వర్గీకరణ తెలంగాణలోనే ఎందుకు ఇంప్లిమెంట్ చేసిరని ప్రభుత్వాలను సూటిగా ప్రశ్నిస్తున్నాం.

## ఘనంగా అంతర్జాతీయ జర్నలిస్ట్ డే...

**-బిజెపి మెదక్ బోర్డ్ మెంబర్ కమ్మరి శ్రీనివాస్...**

**గజ్వేల్ నవంబర్ 16 మన వార్త ప్రతినిధి** ప్రభుత్వానికి ప్రజలకు వారధిలా పనిచేసే ఒక సైనికుడే జర్నలిస్ట్ అని బిజెపి మెదక్ బోర్డు మెంబర్ కమ్మరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో అంతర్జాతీయ జర్నలిస్టు డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సమస్యలను ప్రభుత్వానికి ప్రపంచానికి తెలిసే విధంగా పనిచేసే జర్నలిస్టులు ఎంతోమంది ఉన్నారన్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా సమస్య పరిష్కారానికి పనిచేసే వారదే జర్నలిస్టులు అన్నారు. అంతర్జాతీయ జర్నలిస్ట్ దినోత్సవ సందర్భంగా గజ్వేల్ మండలం జర్నలిస్టులందరినీ కలవడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మండలంలో ఎక్కడైనా సమస్య ఉంది అంటే అధికారుల కంటే ముందు అక్కడికి చేరుకునేది జర్నలిస్ట్ అని గుర్తు చేశారు. అనంతరం ప్రతి జర్నలిస్టులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు నాయిని పెద్ద యాదగిరి, వెంకటేశం, యూసుఫ్, లక్ష్మణ చారి, రమేష్, బాలు గౌడ్, మురళి గిరి ప్రవీణ్ గణేష్,నరేష్, నాయకులు పబ్బా శ్రీనివాస్, వేణు, సందీప్, బారు అరవింద్,తదితరులు పాల్గొన్నారు.



?

## ఆదివారం భద్రాచల రాములోరి ఆలయం నకు పోటెత్తిన భక్త జనం

**-శ్రీ స్వామివారి సేవలో పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్..**
**-ఒక్క రోజే 99 నిత్యకళ్యాణములు...**

**భద్రాచలం, నవంబర్ 16. ( మన వార్త ప్రతినిధి).**
ఆదివారం సందర్భంగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో భక్తుల రద్దీ కనిపించింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. "జై శ్రీరామ్" నినాదాలతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ రీతిన స్వాగతం పలికారు. అర్చకులు వేద మంత్రోచారణ ద్వారా తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తుల రద్దీ నేపథ్యంలో దేవస్థానం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. శ్రీస్వామీ వారి నిత్యకల్యాణం నందు 99 మంది ( దంపతులు) పాల్గొన్నారు. ఆలయ పరిసరాలను ఆధ్యాత్మికతతో నిండిపోయింది. ద్వాదశి సందర్భంగా సాయంత్రం గోదావరి తీరంలో గోదావరి హారతిని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. దీపాల వెలుగులు, నాదస్వర ధ్వనులతో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడింది. ఈ కార్యక్రమం లో కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు, అధికారులు మరియు భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో హారతిలో పాల్గొన్నారు.





## సామూహిక వివాహాలు నిర్వహించడం అభినందనీయం



**కల్వకుర్తి. నవంబర్ 16 మన వార్తా ప్రతినిధి**
**-ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ...**
అచ్చంపేట పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో అప్ప శివ గారి ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించిన 65 జంటల సామూహిక వివాహ మహోత్సవంలో కాంగ్రెస్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, మిర్యాల రాజయ్య, ఉప్పు అంజనేయులు లు ముఖ్య అతిథులుగా పాల్గొని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అనురాధ గార్లతో కలిసి వివాహాలు చేసుకున్న జంటలను ఆశీర్వదించారు. అనంతరం నిర్వాహకులు అప్ప శివ గారు ముఖ్య అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ గారు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున సామూహిక వివాహాలు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ వీఆర్వో మిర్యాల రాజయ్య వెల్దండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు అంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అత్యపత్య నేషనల్ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ చైర్మన్ ఎడ్మ సత్యం



**కల్వకుర్తి నవంబర్ 16 మనవార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలో అత్య పత్య నేషనల్ టోర్నమెంట్ క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కల్వకుర్తి మాజీ చైర్మన్ సత్యం పాల్గొన్నారు. ఎడ్మ సత్యం మాట్లాడుతూ కల్వకుర్తి పట్టణంలో అత్యపత్య నేషనల్ టోర్నమెంట్ క్రీడా పోటీలు నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందని విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల పోటీతత్వం పెరుగుతుందని సూచించారు. క్రీడాభ్యాసం ద్వారా క్రీడాకారుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తుందని అన్నారు.

# పోలీసుల మెరుపు దాడి..



**-ఏడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత,కేసు నమోదు...**

**వీణవంక,నవంబర్16( మన వార్త ప్రతినిధి):**అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఏడు ఇసుక కాంట్రాక్టర్లు పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.వీణవంక మండలం కొండపాక నుండి ఐదు ,పోతిరెడ్డి పల్లి గ్రామాల మానేరు వాగు నుండి రెండు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేస్తుండగా సమాచారమందుకొన్న వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తన సిబ్బందైన హెడ్ కానిస్టేబుల్ అశోక్,కానిస్టేబుల్ లు వినీత్,దినేష్ లతో కలిసి మండలము లోని వల్భాపూర్ గ్రామ శివారులో ఆదివారం తెల్లవారు జామున పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ల యజమానుల పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు . అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కటి న చర్యలు తీసుకుంటామని ఎస్సై ఆవుల తిరుపతి హెచ్చరించారు.

# కరెంట్ షాక్ తో రైతు మృతి



**చందుర్తి, నవంబర్ 16, మన వార్త.**చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన అంబిరీ లింగం 65 అనే రైతు ఆదివారం కరెంట్ షాక్ తో మృతి చెందాడు. లింగం కుమారుడు అంబిరీ పూర్ణ చందర్ తెలిపిన వివరాల ప్రకారం......వ్యవసాయ పనుల నిమిత్తం పొలం దగ్గర వెళ్లిన మా నాన్న ఇంటికి తిరిగి రాకపోవడంతో ...పొలం వద్దకు వెళ్లి చూడగా, మోటార్ స్టార్టర్ బాక్స్ వద్ద కరెంట్ షాక్ తగిలి పడి ఉండడం గమనించాను. పక్కనే ఉన్న రైతులను పిలిచి సహాయం అడగి,వేములవాడ ఏరియా ఆసుపత్రి తరలించే క్రమంలో మార్గం మధ్యలో చనిపోయినట్టు తెలిపాడు.

## సిబిల్ స్కోరు తక్కువైతే రుణం రావడం లేదా?




**న్యూఢిల్లీ, నవంబర్16** జీవితంలో ఒక వ్యక్తికి వెంటనే డబ్బు అవసరమైన సందర్భాలు చాలా ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో వారు అత్యవసర నిధిని ఆదా చేసుకుంటే వారి పరిస్థితి సులభం అవుతుంది. అయితే చాలా మందికి అలాంటి పరిస్థితులను ఎదుర్కోవడానికి అత్యవసర నిధి ఉండదు.అటువంటి పరిస్థితిలో బ్యాంకు నుండి రుణం తీసుకోవడం తప్ప వేరే మార్గం లేదు. రుణం మంజూరు చేసే ముందు బ్యాంకులు ఒక వ్యక్తి ఆర్థిక సమాచారం, ఇతర అంశాలను పరిశీలిస్తాయి. బ్యాంకులు ప్రధానంగా ఒక వ్యక్తి సిబిల్ స్కోరు గురించి సమాచారం కోసం చూస్తాయి. సిబిల్ స్కోరు తక్కువగా ఉంటే బ్యాంకులు రుణం మంజూరు చేయడానికి నిరాకరించవచ్చు. సిబిల్ స్కోరు తక్కువగా ఉంటే ఒక వ్యక్తి రుణం పొందవచ్చా? సిబిల్ స్కోరు తక్కువగా ఉన్న బ్యాంకు నుండి మీరు ఎలా రుణం పొందవచ్చో తెలుసుకుందాం.మీ సిబిల్ స్కోరు చెడ్డగా ఉంటే మీరు ఈ విధంగా రుణం పొందవచ్చు:మీ సిబిల్ స్కోరు పేలవంగా ఉండి, మీ బ్యాంకు మీకు రుణం నిరాకరించినట్లయితే, భయపడాల్సిన అవసరం లేదు. అలాంటి సమయాల్లో మీ బ్యాంకు ఎఫ్‌డీ మీకు మద్దతుగా ఉంటుంది. చాలా సందర్భాలలో తక్కువ సిబిల్ స్కోర్‌లతో కూడా బ్యాంకులు ఎఫ్‌డీలపై రుణాలను ఆమోదిస్తాయి. అయితే రుణ మొత్తం మీ ఎఫ్‌డీ బ్యాలెన్స్‌పై ఆధారపడి ఉంటుంది.ఎఫ్‌డీపై రుణం అనేది ఒక రకమైన సెక్యూర్డ్ రుణం. బ్యాంకులు మీ క్రెడిట్ చరిత్రను పరిశీలించవు. ఎందుకంటే మీ ఎఫ్‌డీ మీ రుణానికి ఏకైక పూచీకత్తు. ఏదైనా కారణం చేత మీరు రుణాన్ని తిరిగి చెల్లించలేకపోతే బ్యాంకు మీ ఎఫ్‌డీ నుండి రుణ మొత్తాన్ని తీసుకుంటుంది. అందువల్ల సిబిల్ స్కోరు తక్కువగా ఉన్నవారికి ఎఫ్‌డీపై రుణం తీసుకోవడం సులభమైన, నమ్మదగిన ఎంపిక కావచ్చు మీ సిబిల్ స్కోరు ఈ విధంగా మెరుగుపడుతుంది:ఎఫ్‌డీ మొత్తంలో 90% వరకు రుణం తీసుకోవచ్చు. అంటే మీ ఎఫ్‌డీ విలువ రూ.1 లక్ష అయితే మీరు రూ.90,000 వరకు రుణం తీసుకోవచ్చు. మీరు మీ ఎఫ్‌డీ లోన్ మొత్తాన్ని సకాలంలో తిరిగి చెల్లిస్తే మీ సిబిల్ స్కోరు మెరుగుపడుతుంది. మీ ఎఫ్‌డీ లోన్ మొత్తాన్ని తిరిగి చెల్లించడం ద్వారా మీరు మీ సిబిల్ స్కోరును 100 పాయింట్ల వరకు మెరుగుపరచుకోవచ్చు.

# పాన్-ఆధార్ లింక్ అయిందా?..




**న్యూఢిల్లీ, నవంబర్16**
పాన్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరూ ఆదాయపు పన్ను చట్టం-1961 ప్రకారం.. ఆధార్‌తో అనుసంధానం చేస్కోవాల్సి ఉంటుంది పాన్-ఆధార్ లింక్. దీనికి సంబంధించిన గడువు 2025 డిసెంబర్ 31న ముగియనుంది. అంటే పాన్‌కు ఆధార్ లింక్ అవ్వకపోతే.. 2026 జనవరి 1 తర్వాత పాన్ కార్డు డియాక్టివేట్ అయ్యే అవకాశముంది. ఈ నేపథ్యంలో నిర్దిష్ట గడువులోగా ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ఆదాయపు పన్ను విభాగం.. పన్ను చెల్లింపుదారులను అప్రమత్తం చేసింది.భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఇటీవల నోటిఫై చేసిన నూతన ఆధార్ నిబంధనల ప్రకారం.. వినియోగదారులు తమ పాన్ కార్డును ఆధార్‌కు లింక్ చేస్కోవడం తప్పనిసరి. వినియోగదారులు గడువులోగా స్పందించకపోతే.. తర్వాత ఆ పాన్ నిరుపయోగంగా మారుతుందని తెలిపింది. ఒకవేళ.. మీ పాన్‌కు ఆధార్ అనుసంధానమైందో లేదో తెలుసుకోవాలంటే.. ఆదాయపు పన్ను శాఖ అఫీషియల్ వెబ్‌సైట్లోకి వెళ్లి 'లింక్ ఆధార్ స్టేటస్ 'పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు.

# బీసి విద్యార్థి జేఏసీ పోరాటంతో దిగి వచ్చిన ఓయూ ఉన్నత అధికారులు...



– బీసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్....

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి,నవంబర్ 16, మనవార్త.** ఉస్మానియా యూనివర్సిటీలోని నిజాం కళాశాలలో బీఎస్సీ (ఎలక్ట్రానిక్స్)మూడవ సంవత్సరం చదువుతున్న మిట్టపల్లి హర్ష అనే దళిత (మాదిగ సామజిక వర్గానికి) వర్గానికి చెందిన విద్యార్థి హర్ష విద్యార్థి సమస్యల పట్ల నిజాం కాలేజీ ప్రిన్సిపాల్ రాజశేఖర్ ను ప్రశ్నించినందుకు గాను ఆకారణంగా మూడు నెలలు నుండి సస్పెండ్ చేసి విద్యార్థి హర్షను మానసిక వేదానకు గురి చేయడం జరిగింది. ఈ సమస్యను విద్యార్థి హర్ష తల్లిదండ్రులు ఓయూ విసి కుమార్ దృష్టికి తీసుకువెళ్లి పలుమార్లు విన్నవించిన స్పందించక పోవడంతో హర్ష తల్లిదండ్రులు ఈ సమస్యను బీసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ దృష్టికి తీసుకు రావడంతో స్వామి గౌడ్ సూచనతో హర్ష తల్లిదండ్రులు హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు జడ్జిమెంట్ విద్యార్థి హర్షకు అనుకూలంగా తీర్పు రావడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంట్ ను భేఖాతారు చేసిన ఓయూ వీసి కుమార్ ను విద్యార్థి హర్ష తల్లిదండ్రులు పలుమర్లు కలిసి విన్నవించి వేడుకున్న కూడ పట్టించుకోకా పొవడంతో విద్యార్థి హర్ష, వారి తల్లిదండ్రులు మళ్ళీ ఈ సమస్యను బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ దృష్టికి తీసుకురావడంతో రంగంలోకి దిగిన స్వామి గౌడ్ ఈ సమస్యను సీరియస్ గా తీసుకొని ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య దృష్టికి తీసుకు వెళ్లడంతో ఎస్సి, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఓయూ ఉన్నత అధికారులను గట్టిగ మందలించడంతో దెబ్బకు దిగివచ్చిన ఓయూ ఉన్నత అధికారులు విద్యార్థి హర్షకు షరతులు లేకుండ తిరిగి కాలేజీ అడ్మిషన్, హాస్టల్ వసతితో పాటు అన్ని పరీక్షలు నిర్వహించే విధంగా అనుమతులు ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో విద్యార్థి హర్షకు సెమిస్టరు, ప్రాక్టికల్లో మార్కులు తక్కువ వేసి వివక్షత చూపితే ఓయూ ఉన్నత అధికారుల భరతం పడుతమని బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామిగౌడ్ హెచ్చరించారు. ఈ సమస్యను తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి విద్యార్థి భవిష్యత్ నిలబెట్టిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు బిసి విద్యార్థి జేఏసీ తరపున ప్రత్యక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ సందర్భంగా బీసి విద్యార్థి జేఏసీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చేస్తే ఓయూ ఉన్నత అధికారులకు అండగా ఉంటామని, అదేవిధంగా విద్యార్థులకు చెడు చేస్తే పోరాటం చేస్తూ విద్యార్థుల హక్కులను కాపాడుతామని ఓయూ ఉన్నత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసి జేఏసీ నాయకులు గణేష్ గౌడ్, అరవింద్, శివ యాదవ్, శ్రవణ్,లక్ష్మణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మురళిని సన్మానించిన బీజేపీ నాయకుడు కమ్మరి శ్రీ ను




**గజ్వేల్ నవంబర్ 16 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆదివారం బీజేపీ సీనియర్ నాయకుడు కమ్మరి శ్రీను ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు సన్మానం చేసి అభినందనలు తెలిపారు అందులో భాగంగా మన వార్త విలేఖరి మురళికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా కమ్మరి శ్రీను మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిస్వార్థ సేవ చేస్తున్న విలేఖరులకు అభినందనలు తెలుపుతూ వారికి చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు

# ఎస్‌బీఐ కస్టమర్లకు బిగ్ అలర్ట్





**న్యూఢిల్లీ, నవంబర్16** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ). తన కస్టమర్లకు ఒక ముఖ్యమైన ప్రకటన చేసింది. డిజిటల్ చెల్లింపుల విభాగంలో అందిస్తున్న ఎం క్యాష్ సర్వీసును నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. నవంబర్ 30వ తేదీ వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేసింది. డిసెంబర్ 1వ తేదీ నుంచి ఈ సేవలను నిలిపివేస్తున్నట్లు వివరించింది. ప్రస్తుతం ఈ ఎం క్యాష్ సేవలు.. ఎస్‌బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్, యోనో లైట్ యాప్‌లలో అందుబాటులో ఉంది. దీని ద్వారా లబ్దిదారుడి బ్యాంక్ ఖాను ముందుగా నమోదు చేయకుండానే.. కస్టమర్లు కేవలం వారి మొబైల్ నెంబర్ లేదా ఈ మెయిల్ ఐడీ ద్వారా నగదు పంపడం లేదా స్వీకరించడం చేసేవారు. అయితే నవంబర్ 30వ తేదీ వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉండనుందని ఎస్‌బీఐ వెల్లడించింది. ఎం క్యాష్ సేవలు నిలిచిపోనున్న నేపథ్యంలో నగదు బదిలీ కోసం సురక్షితమైన డిజిటల్ పద్ధతులను వినియోగించుకోవాలని తమ బ్యాంక్ కస్టమర్లకు ఎస్‌బీఐ సూచించింది. అందుకు ప్రత్యామ్నాయ మార్గాలుగా .. యూపీఐ, ఐఎంపీఎస్, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ వంటివి అందుబాటులో ఉన్నాయని కస్టమర్లకు ఎస్‌బీఐ సోదాహరణగా వివరించింది. ఇక ఎం క్యాష్ లాగానే యూపీఐ ద్వారా నగదు పంపడానికి లబ్ధిదారుడిని ముందుగా రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం లేదు. భీమ్, ఎస్‌బీఐ పే, యోనో యాప్‌ల ద్వారా మొబైల్ నెంబర్ లేదా ఖాతా వివరాలతో సులభంగా నగదు లావాదేవీలు జరపవచ్చు. మరోవైపు ఐఎంపీఎస్, నెఫ్ట్, ఆర్‌టీజీఎస్ సేవలు యాథాతథంగా పని చేస్తాయని ఎస్‌బీఐ వివరించింది.

# సరైన నిద్రలేదంటే డయాబెటిస్ ప్రమాదం...



తక్కువ నిద్ర లేదా నిద్రలేమి వివిధ అనారోగ్యాలకు కారణం అవుతుందన్న విషయం తెలిసిందే. అయితే కనీసం ఆరు గంటలకంటే తక్కువగా నిద్రపోయే వారిలో టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతున్నట్లు తాజా అధ్యయనంలో వెల్లడ్కెంది. స్టడీలో భాగంగా పరిశోధకులు సుమారు 2,50,000 మందికి సంబంధించిన హెల్త్ డేటాను యూకే బయో బ్యాంక్ నుంచి సేకరించి విశ్లేషించారు. కొందరిని స్వయంగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు ఆరుగంటకంటే తక్కువగా నిద్రపోయే వారిలో టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 16 శాతం ఎక్కువగా ఉన్నట్లు కనుగొన్నారు. నిద్ర, మధుమేహం మధ్య ఎలాంటి సంబంధం ఉంది? ఆరోగ్యంపై ఎలా ప్రభావం చూపుతుందనే విషయాన్ని తెలుసుకోవడానికి రీసెర్చర్స్ పలువురు పార్టిసిపెంట్స్‌ను అబ్జర్వ్ చేశారు. 24 గంటల్లో ఎంత సేపు నిద్రపోతున్నారని అడిగారు. యావరేజ్‌గా ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోవడం అనేది సాధారణ ఆరోగ్య లక్షణం అయినప్పటికీ, ఈ సందర్భంగా పరిశోధకులు మైల్డ్ స్లీప్ (ఆరు గంటలు), మోడరేట్ స్లీప్ (ఐదు గంటలు), అలాగే ఎక్స్‌ట్రీమ్ స్లీప్ (మూడు నుంచి నాలుగు గంటలు) ఇలా.. మూడు కేటగిరీలుగా విభజించి అబ్జర్వేషన్ కొనసాగించారు. అయితే హెల్తీ ఈటింగ్ హాబిట్స్ వల్ల డయాబెటిస్ వచ్చే రిస్క్ తక్కువగా ఉంటుందని అధ్యయనం కనుగొన్నప్పటికీ, ఈ అలవాటు ఉన్నవారిలో కూడా రోజుకు ఐదు గంటలకంటే తక్కువ నిద్రపోపయే వ్యక్తుల్లో , ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోయే వారితో పోల్చితే టైప్ -2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరిగినట్లు గమనించారు. ఐదు గంటలపాటు నిద్రపోవడంవల్ల మధుమేహం వచ్చే రిస్క్ 16 శాతం పెరుగుతుందని, అలాగే రోజుకు మూడు నుంచి నాలుగు గంటలు మాత్రమే నిద్రపోయేవారిలో డయాబటిస్ వచ్చే ప్రమాదం 41 శాతం పెరుగుతుందని పరిశోధకులు కనుగొన్నారు. అందుకే ప్రతి వ్యక్తికి 7 నుంచి 8 గంటల నిద్ర తప్పక అవసరమని సూచిస్తున్నారు. అందుకే తక్కువ నిద్రపోయే వారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

# ఇష్టంగా ఫాస్ట్ ఫుడ్ తింటున్నారా...



ఫాస్ట్ ఫుడ్ అంటే ఇష్టపడని వారు ఉండరు. చాలా మంది ఎంతో ఇష్టంగా బయటకు వెళ్లి ఫాస్ట్ ఫుడ్ తిని వస్తారు. ఇంకొందరు ఇంట్లో వంట కూడా చేయకుండా ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నుంచి పార్సిల్ తెచ్చుకొని ఇష్టంగా తింటూ ఉంటారు. అయితే తాజాగా చేసిన ఓ సర్వేలో షాకింగ్ విషయాలు వెల్లడి అయ్యాయి. చిప్స్, ఫ్రెంచ్ ఫ్రైస్, ఇతర ఫాస్ట్ ఫూడ్ వల్ల దీర్ఘకాలికంగా మెదడు దెబ్బ తినవచ్చని, ఇది మన పైనే కాకుండా రాబోయే తరాలపై కూడా ప్రభావం చూపుతోందని వారు పేర్కొన్నారు. అయితే చికాగోకు చెందిన యూనివర్సిటీ వారు రెస్టారెంట్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లోని ఫుడ్‌ను ఎలకలకు తినిపించి అధ్యయనం చేశారు. ఆహారం తిన్న ఎలుకల కాలేయంలో వాపు, జాపకశక్తి తగ్గడం, అలాగే దీర్ఘకాలంలో డిమెన్షియాకి కారణం అవ్వడం గుర్తించారు. అయితే ఇలా ఎందుకు జరుగుతుందని సెర్చ్ చేయగా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఎక్కువగా వేడి చేసిన నూనెను, పదే పదే వాడుతారు, దీని వలన మెదడు దెబ్బతిన్నట్లు వారు తెలిపారు. అంతే కాకుండా ఈ ఆహారం తిన్న ఎలుక పిల్లల్లో కూడా అదే సమస్య కనిపించిందంట. దీంతో అలాంటి ఫుడ్ తినకూడదని పరిశోధకులు తెలుపుతున్నారు. ముఖ్యంగా నువ్వుల నూనె, సన్ ఫ్లవర్ ఆయిల్ మళ్లీ మళ్లీ వేడి చేసినపుడు కాలేయంలో ఆక్సిడేషన్ ఒత్తిడి, ఇన్ఫ్లమేషన్ పెరిగింది. పెద్దపేగుల్లో సమస్యలు, అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి న్యూరో డిజెనరేటివ్ వ్యాధులు ఏర్పడే ప్రమాదం ఉదని, అందువలన ఫాస్ట్ ఫుడ్, రెస్టారెంట్ ఫుడ్‌కు ఎంత దూరం ఉంటే అంత మంచిదని వారు పేర్కొన్నారు.

# ఈ చెట్టు వల్ల ఎన్ని ప్రయోజనాలు ఉన్నాయో..



సహజంగానే ప్రకృతి ఎన్నో ఔషధాలను విటమిన్లు, మినరల్స్ ను అందిస్తుంటుంది. ఆకులు, కూరగాయలు, పండ్లతో మనుషుల ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో పోషకాలు అందుతాయి. అంతే కాదు ఎన్నో ఉపయోగాలు కూడా ఉంటాయి. ప్రకృతి అందించే వాటిలో మునగ చెట్టు కూడా ఒకటి. దీన్ని ఒక అద్భుతమైన చెట్టుగా పరిగణిస్తారు. నీరు ఉండే స్థలంలో ఈ చెట్టు ఎక్కువగా పెరిగి రైతులకు అధిక ఆదాయాన్ని సంపాదించి పెడుతుంది. మునగ కాయలు, ఆకులు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయి. ఒక్క మునగాకు తిన్నా కూడా ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ఇందులో ఉండే పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతుందని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. అంతేకాదు రక్తహీనతకు కూడా మంచి ఔషధంగా పనిచేస్తుందట. అయితే మునగాకు ఉత్పత్తిలో మన దేశం మొదటి స్థానంలో ఉందని చెబుతున్నాయి గణాంకాలు. ఈ మునగ తోటల పెంపకం వల్ల ఆదాయం, ఆరోగ్యం రెండు చేపట్టవచ్చు. మరి ఈ మునగ తోటల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలు, తోట విలువ ఆధారిత పదార్థాల తయారీ గురించి కూడా తెలుసుకుందాం. రక్తహీనత సమస్యను తగ్గించడానికి ఐరన్ మాత్రలను వాడుతుంటారు ప్రజలు. కానీ దీనికి బదులు మునగ ఆకు పొడిని తీసుకుంటే రక్తహీనత సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చుట.

# రోహిత్ శర్మ ఫ్యామిలీతో ఫారిన్ టూర్



**ముంబై, నవంబర్16** టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ప్రస్తుతం తన కుటుంబంతో విదేశీ పర్యటనలో సంతోషంగా గడుపుతున్నారు. ఈ టూర్‌లో ఆయన భార్య రితికా సజ్దేహ్, కుమారుడు అహాన్‌తో కలిసి ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నారు. విదేశీ వీధుల్లో సరదాగా తిరుగుతూ, కుటుంబ సమేతంగా కొత్త అనుభవాలను పొందుతున్నారు. ఈ పర్యటన రోహిత్‌కు క్రికెట్ ఒత్తిడి నుంచి విరామం ఇస్తూ, కుటుంబంతో ఆనందమైన సమయాన్ని అందిస్తోంది. ఈ టూర్‌లోనే రోహిత్ కుమారుడు అహాన్ తన మొదటి పుట్టినరోజును ఘనంగా జరుపుకున్నాడు. ఈ సందర్భంగా రోహిత్, రితికా దంపతులు అహాన్‌తో కలిసి ప్రత్యేక క్షణాలను సెలబ్రేట్ చేశారు. అహాన్ బర్త్‌డే సంబరాలు వారి కుటుంబంలో సంతోషాన్ని నింపాయి. ఈ వేడుకలు విదేశీ నేపథ్యంలో జరగడంతో వారికి మరింత గుర్తుండిపోయే అనుభవంగా మారింది. రోహిత్ ఈ అద్భుతమైన క్షణాలను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో అభిమానులతో పంచుకున్నారు. అహాన్ బర్త్‌డే ఫొటోలతో పాటు ఆయన హృదయపూర్వక సందేశాన్ని షేర్ చేశారు. “సమయం ఎంత వేగంగా గడిచిపోతోందో! కానీ మేము ప్రతి క్షణాన్ని ఆనందిస్తున్నాం,” అని రోహిత్ రాసుకొచ్చారు. ఈ పోస్ట్ అభిమానుల నుంచి విశేష స్పందనను రాబట్టింది, చాలా మంది ఆయన కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు. రోహిత్ శర్మ ఈ విదేశీ టూర్ ద్వారా కుటుంబ ప్రాధాన్యతను మరోసారి గుర్తు చేశారు. క్రికెట్ బిజీ షెడ్యూల్ మధ్యలోనూ కుటుంబంతో గడిపే సమయం ఆయనకు ఎంతో విలువైనది. అహాన్ మొదటి పుట్టినరోజు వేడుకలు, విదేశీ పర్యటన ఆనందాలు రోహిత్ కుటుంబ జీవనశైలిని మరింత ఆకర్షణీయంగా చేశాయి. అభిమానులు ఈ సంతోషకర క్షణాలను చూసి, రోహిత్ జీవితంలో కొత్త అధ్యాయాన్ని ఆస్వాదిస్తున్నారు.

# క్యురేటర్‌కు మద్దతుగా నిలిచిన గంగూలీ



**ముంబై, నవంబర్16** కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన తొలి టెస్టు మ్యాచులో టీమిండియా ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. 124 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక 93 పరుగులకే ఆలౌటైంది. దీంతో 30 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో ఇరు జట్ల బౌలర్లు ఓ రేంజ్ లో బ్యాటర్లపై విరుచకుపడ్డారు. బాల్ ను టచ్ చేయడానికి బ్యాటర్లు భయపడ్డారు అంటే... ఏ రేంజ్ లో పిచ్ మార్పు జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఈ మ్యాచ్ లో ఎవ్వరూ ఊహించని విధంగా పిచ్ బౌలర్లకు అనుకూలంగా మారింది. కోల్‌కతా టెస్టులో పరుగులు చేయడానికి బ్యాటర్లను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన.. ఈ పిచ్ పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, భారత జట్టు మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ స్పందించాడు. బ్యాటర్లు పరుగులు చేయడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా ఒక్కడే (55లిబీ 136 బంతులు) రెండో ఇన్నింగ్స్‌లో ఈ పిచ్‌పై పరుగులు చేయగలిగాడు. అందరూ అనుకున్నట్లే మూడు రోజుల్లోనే ఈ టెస్టు మ్యాచ్ ముగిసింది. ఈ నేపథ్యంలో పలువురు మాజీలు ఈడెన్ గార్డెన్స్ పిచ్ పై విమర్శలు గుప్పిస్తున్నారు. ఐసీసీ నుంచి సైతం నాసిరకం (పూర్) రేటింగ్, డిమెరిట్ పాయింట్లు వచ్చే ప్రమాదముందని క్రికెట్ అభిమానులు వాపోతున్నారు.

# మా ఓటమికి కారణం అదే పంత్



**ముంబై, నవంబర్16** స్వదేశంలో దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్ ను భారత్ ఓటమి ప్రారంభించింది. కోల్‌కతా వేదికగా ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన తొలి టెస్టులో ప్రొటీస్ చేతిలో 30 పరుగుల తేడాతో టీమిండియా పరాజయం పాలైంది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో బవుమా బృందం 1-0తో ఆధిక్యంలోకి వెళ్లగా.. గువాహటి వేదికగా రెండో టెస్టులో తప్పక గెలవాల్సిన పరిస్థితిలో భారత్ నిలిచింది. మరోవైపు తొలి టెస్టు ఓటమి నేపథ్యంలో భారత జట్టు తాత్కాలిక కెప్టెన్ రిషభ్ పంత్ స్పందించాడు. ఒత్తిడిలో తాము చిత్తయ్యామని పేర్కొన్నాడు. ఇంకాస్త మెరుగ్గా ఆడి ఉంటే టార్గెట్ ను ఛేదించే వాళ్లమని తమ ఫెయిల్యూర్ ను పంత్ అంగీకరించాడు. మ్యాచ్ అనంతరం రిషబ్ పంత్ మీడియాతో మాట్లాడుతూ... ‘124 పరుగుల లక్ష్యాన్ని మేము ఛేదించి ఉండాల్సింది. టార్గెట్ చిన్నదే అయినా... రెండో ఇన్నింగ్స్‌లో మాపై ఒత్తిడి బాగా పెరిగింది. దాన్ని మేము అధిగమించ లేకపోయాము. సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా, బాష్.. అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వారిద్దరు.. తమ భాగస్వామ్యంతో మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పుకున్నారు. ఇలాంటి పిచ్‌పై 120 పరుగులు చేయడం అంత ఈజీ కాదు. అయితే, మేము మాత్రం ఈ విషయంలో విఫలమయ్యాము. ఈ మ్యాచ్ ఫలితాన్ని విశ్లేషించిన తర్వాత తదుపరి నిర్ణయం తీసుకుంటాం. తిరిగి పుంజుకుంటామనే నమ్మకం ఉంది’ అని పంత్ వెల్లడించాడు. మెడనొప్పి వల్ల తొలి ఇన్నింగ్స్ మధ్యలోనే నిష్క్రమించిన కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు. అతడి స్థానంలో వైస్ కెప్టెన్ పంత్.. తాత్కాలిక సారథిగా వ్యవహరించాడు.

# బ్యాటింగులో విధ్వంసం..వైభవ్ సూర్యవంశీ



**ముంబై, నవంబర్16** క్రికెట్‌లో ఆటగాళ్లకు ఇష్టమైన ఫుడ్ దొరకకపోతే..ఆ కోపం ఎవరి మీద చూపించాలి ? యంగ్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ విషయంలో ఇప్పుడు అదే జరుగుతోంది. వైభవ్ సూర్యవంశీకి మటన్, రైస్ అంటే చాలా ఇష్టం. కానీ, క్రికెట్ కెరీర్ కోసం డైటింగ్ మొదలుపెట్టిన వైభవ్.. ఇప్పుడు తన ఫేవరెట్ ఫుడ్‌కు దూరంగా ఉండాల్సి వస్తోంది. ఆ కోపమే ఇప్పుడు అతని బ్యాట్‌లో కనిపిస్తోందట. రైజింగ్ స్టార్ ఆసియా కప్‌లో ఆడుతున్న భారత జట్టుకు వైభవ్ కోపం బాగానే పనికొస్తోంది. మటన్ తిననందుకు వచ్చిన కోపాన్ని వైభవ్.. బౌలర్ల మీద, ప్రత్యర్థుల మీద చూపిస్తున్నాడు. వైభవ్ సూర్యవంశీ పెద్ద అన్నయ్య అయిన ఉజ్వల్ సూర్యవంశీ ఈ విషయం గురించి ఒక ఇంటర్వ్యూలో నవ్వుతూ చెప్పారు. “క్రికెట్‌లో బాగా రాణించడానికి వైభవ్ తన తిండి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. డైటింగ్ స్టార్ట్ చేసి మటన్, రైస్ తినడం మానేశాడు. మటన్ తినకుండా ఉండడంతో వైభవ్ చాలా కోపంగా ఉన్నాడు. ఆ కోపాన్ని అతను బౌలర్ల మీద చూపిస్తున్నాడు. ఆ కోపానికి బౌలర్లు బలవుతున్నారు” అని ఆయన అన్నారు. అంటే.. వైభవ్ తన ఫేవరెట్ ఫుడ్ కోల్పోయిన కోపాన్ని ప్రత్యర్థి బౌలర్లపై సిక్సర్లు, ఫోర్ల రూపంలో చూపిస్తున్నాడన్నమాట. రైజింగ్ స్టార్ ఆసియా కప్‌లో వైభవ్ సూర్యవంశీ తన మొదటి మ్యాచ్‌లోనే పెద్ద విధ్వంసం సృష్టించాడు. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో అతను కేవలం 42 బంతుల్లోనే 15 సిక్సర్లు, 11 ఫోర్ల సహాయంతో 144 పరుగులు చేశాడు. దీంతో టీ20 ఫార్మాట్‌లో ఒక దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడైన బ్యాట్స్‌మన్గా రికార్డు సృష్టించాడు. వైభవ్ బ్యాటింగ్ చూస్తే, అతను మటన్ తిననందుకు ఎంత కోపంగా ఉన్నాడో అర్థమవుతుంది. యూఏఈ తర్వాత ఇప్పుడు వైభవ్ సూర్యవంశీని పాకిస్తాన్ జట్టు ఎదుర్కోవాల్సి ఉంది. గత మ్యాచ్‌లో వైభవ్ బ్యాటింగ్ చేసిన తీరు చూస్తే, పాకిస్తాన్ బౌలర్లకు ఇది మంచి వార్త కాదు. అన్నయ్య ఉజ్వల్ చెప్పినట్లుగా వైభవ్ తన మటన్ కోపాన్ని పాకిస్తాన్ బౌలర్లపై కూడా చూపిస్తే.. పాకిస్తాన్ జట్టుకు కష్టాలు తప్పవు.

# శాంసన్ నిజాయతీపరుడు..





**-రాజస్థాన్‌ను ఎందుకు వీడాడంటే..?**


**ముంబై, నవంబర్16** ఐపీఎల్‌లో బిగ్గెస్ట్ ట్రేడ్‌డీల్‌లో సంజూ శాంసన్ ను చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. ఏడేళ్లుగా రాజస్థాన్ రాయల్స్‌తో కొనసాగిన సంజూ ఇప్పుడు చెన్నై జెర్సీతో మైదానంలోకి దిగనున్నాడు. సంజూ రాజస్థాన్‌కు గుడ్ బై చెప్పడానికి కారణాలు లేకపోలేదు. కొన్ని సీజన్లుగా జట్టు ప్రదర్శన ఆశించినతంగా లేకపోవడంతో నిరాశచెందిన శాంసన్.. కొత్త ఫ్రాంచైజీకి ఆడేందుకు నిర్ణయించుకున్నాడు. తమ జట్టుకు పద్నాలుగేళ్లు ఆడిన శాంసన్‌ను వదిలేయడంపై రాజస్థాన్ యజమాని మనోజ్ బడలే ఏం చెప్పాడంటే..?‘ఈ ఏడాది.. అంతకంటే ముందు నుంచి కూడా శాంసన్ తాను జట్టు మారాలని అనుకుంటున్నట్టు చెప్పాడు. అతడలా మాతో చెప్పగానే అందరం షాకయ్యాం. టీమ్ మేనేజ్‌మెంట్ సమావేశమై చర్చించాం. సంజూ చాలా నిజాయతీపరుడు. కానీ, అతడు వ్యక్తిగతంగా డల్‌గా కనిపించాడు. రాజస్థాన్ ఫ్రాంచైజీ అంటే అతడికి చాలా ఇష్టం, గౌరవం. గత పద్దెనిమిది సీజనల్లో ఒకస్కారి కూడా విజేతగా నిలవకపోవడం కూడా సంజూలో మార్పు తెచ్చింది. పద్నాలుగేళ్లు అతడు రాజస్థాన్‌కు విశేష సేవలందించాడు. ఐపీఎల్‌లో అతడు కొత్త జర్నీ చేయాలనుకుంటున్నాడు. ఇన్నాళ్లు రాజస్థాన్ అభిమానులు అతడి ఆటలను, సిక్సర్లును ఎంతో ఎంజాయ్ చేశారు’ అని తెలిపాడు. 2021లో కెప్టెన్సీ తొలిసారి 2013లో రాజస్థాన్‌కు ఆడిన శాంసన్ 2015 తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్లాడు. అక్కడ మూడు సీజన్లు ఆడిన అతడు మళ్లీ 2018లో రాజస్థాన్ గూటికి చేరాడు. 2021లో కెప్టెన్సీ చేపట్టిన సంజూ మరసటి ఏడాదే జట్టును ఫైనల్ చేర్చాడు. కానీ, టైటిల్ పోరులో గుజరాత్ టైటాన్స్ విజేతగా నిలిచింది. పద్దెనిమిదో సీజన్‌లో గాయంతో కొన్ని మ్యాచ్‌లకు దూరమైన అతడు.. తిరిగి వచ్చేసరికి ప్లే ఆఫ్స్ రేసులో రాజస్థాన్ లేదు. పైగా రియాన్ పరాగ్ సారథిగా రాణించడం, యశస్వీకి జతగా వైభవ్ సూర్యవంశీ రూపంలో డేంజరస్ ఓపెనర్ దొరకడంతో సంజూ జట్టు మారడమే శరణ్యం అనుకున్నాడు. ఐపీఎల్ 18వ సీజన్ ముగియగానే అతడు సీఎస్కేకు అనుకూలంగా పోస్టులు పెట్టాడు. దాంతో.. వచ్చే ఏడాది సంజూ చెన్నైకి ఆడడం ఖాయమనుకున్నారంతా. అనుకున్నట్టే ట్రేడ్ డీల్ ద్వారా చెన్నై అతడిని కొనేసింది.

## బాలకృష్ణ-గోపీచంద్ మలినేని కాంబో రిపీట్..



**హైదరాబాద్, నవంబర్16** నటసింహం నందమూరి బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేనిల హిట్ కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుంది. బ్లాక్‌బస్టర్ చిత్రం 'వీర సింహా రెడ్డి' ఘన విజయం తర్వాత ఈ ఇద్దరూ కలిసి రెండో చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. ఎన్‌బీకే111 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆలస్యం అవుతూ వస్తుంది. అయితే తాజాగా ఈ సినిమా సెట్స్ మీదకి వెళ్లే టైం వచ్చినట్లు తెలుస్తుంది. ఈ నెలాఖరున పూజా కార్యక్రమాలతో అధికారికంగా ఈ చిత్రం ప్రారంభం కాబోతున్నట్లు సమాచారం. ఇది చరిత్ర, వర్తమానం మేళవింపుగా సాగే ఒక శక్తిమంతమైన యాక్షన్ డ్రామాగా రూపొందనుంది. ఇందులో బాలకృష్ణ రెండు విభిన్న కోణాల్లో కనిపించనున్నట్లు సమాచారం. ముఖ్యంగా ఒక పాత్రలో రాజుగా అలరించనున్నారని సమాచారం. ఈ పాత్ర బాలయ్య అభిమానులకు పెద్ద విందు కానుంది. ఈ చిత్రంలో కథానాయికగా స్టార్ హీరోయిన్ నయనతార నటించబోతుండగా.. త్వరలోనే చిత్ర బృందం దీనిపై అధికారిక ప్రకటన చేయనుంది. గతంలో వీరిద్దరూ 'సింహా', 'శ్రీరామ రాజ్యం', 'జై సింహా' వంటి విజయవంతమైన చిత్రాల్లో కలిసి నటించారు. ఈ భారీ యాక్షన్ డ్రామాను వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు.

## ఐబొమ్మ, బప్పం టీవీ వెబ్‌సైట్‌లు క్లోజ్..




**– రవితోనే మూసివేయించిన సైబర్ క్రైమ్ పోలీసులు!**

**హైదరాబాద్, నవంబర్16 (డిజైనర్ టెక్ గురు ప్రతినిధి):**
తెలుగు సినీ పరిశ్రమకు తీవ్ర నష్టాన్ని కలిగించిన పైరసీ వెబ్‌సైట్‌లు ఐబొమ్మ , బప్పం టీవీ లను సైబర్ క్రైమ్ పోలీసులు అధికారికంగా మూసివేయించారు. ఈ వెబ్‌సైట్‌ల నిర్వాహకుడు ఇమ్మడి రవిని శనివారం అరెస్టు చేసిన పోలీసులు అతనితోనే ఆయా వెబ్‌సైట్‌ల కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయించినట్లు సమాచారం.గతంలో 'నా వద్ద కోట్ల మంది డేటా ఉంది. ఈ వెబ్‌సైట్‌పై దృష్టి సారించడం ఆపండి' అంటూ ఇమ్మడి రవి పోలీసులకు సవాల్ విసిరినట్లు సోషల్ మీడియాలో ఒక లేఖ సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలో ఆ సవాలును స్వీకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు, రవి అరెస్ట్ తర్వాత వ్యూహాత్మకంగా వ్యవహరించారు. రవి నుంచి వెబ్ లాగిన్‌లు, సర్వర్ వివరాలను సేకరించి, అతడి సమక్షంలోనే ఆ పైరసీ వేదికలను శాశ్వతంగా క్లోజ్ చేయించినట్లు తెలుస్తుంది. ప్రస్తుతం నిందితుడు ఇమ్మడి రవి నుంచి స్వాధీనం చేసుకున్న వందల సంఖ్యలో ఉన్న హార్డ్ డిస్క్‌లను పోలీసులు క్షుణ్ణంగా విశ్లేషిస్తున్నారు. అలాగే, అతని బ్యాంక్ ఖాతాల ఆర్థిక లావాదేవీల వివరాలను పరిశీలిస్తున్నారు. ఈ పైరసీ సామ్రాజ్యం వెనుక ఉన్న వ్యక్తులు, ఆర్థిక వనరులపై లోతుగా దర్యాప్తు చేసేందుకు పోలీసులు సన్నద్ధమవుతున్నారు. మరోవైపు ఇమ్మడి రవిని తమ కస్టడీకి తీసుకుని మరింత కీలక సమాచారం రాబట్టాలని పోలీసులు నిర్ణయించారు. దీనిలో భాగంగా సోమవారం నాడు నాంపల్లి కోర్టులో కస్టడీ పిటిషన్‌ను సైబర్ క్రైమ్ పోలీసులు దాఖలు చేయనున్నారు.

## దే దే ప్యార్ దే 2 వసూళ్లు ఎంత?




**హైదరాబాద్, నవంబర్16**నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'అఖండ 2' . ఈ మూవీ గురించి చిత్ర బృందం సినీ అభిమానులకు ఒక ఆసక్తికరమైన అప్‌డేట్‌ను అందించింది. తాజాగా నిర్వహించిన 'అఖండ 2' బిగ్ రివీల్ ప్రెస్‌మీట్‌లో చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ%ఔ% ఈ సీక్వెల్‌ను సాధారణ 2డీ వెర్షన్‌తో పాటు 3డీ ఫార్మాట్‌లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. భారతీయ చలనచిత్ర పరిశ్రమలోనే గొప్ప అనుభూతిని పంచే సినిమాల్లో 'అఖండ 2' ఒకటిగా నిలవనుంది. 3డీ ఫార్మాట్‌లో ఈ సినిమాను చూడటం ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని ఇస్తుంది అని టీమ్ ధీమా వ్యక్తం చేసింది. బోయపాటి మార్క్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లు 3డీలో మరింత అద్భుతంగా ఉంటాయని అభిమానులు ఆశిస్తున్నారు. బాలకృష్ణ హీరోగా బోయపాటి శ్రీను తెరకెక్కిస్తున్న ఈ చిత్రం, గతంలో సంచలనం సృష్టించిన 'అఖండ'కు సీక్వెల్‌గా వస్తోంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

## 'నందీశ్వరుడిపై రుద్రుడిలా'..



**హైదరాబాద్, నవంబర్16** సూపర్‌స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి'. శనివారం రామోజీ ఫిల్మ్ సిటీలో జరిగిన 'గ్లోబ్ ట్రాటర్' అనే మెగా ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్‌తో పాటు, మహేష్ బాబు ఫస్ట్ లుక్ గ్లింప్స్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ సినిమాకు వారణాసి అనే టైటిల్ పెట్టిన మేకర్స్ అనంతరం గ్లింప్స్‌ను విడుదల చేశారు. అయితే ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది మహేష్ బాబు ఎంట్రీ.రాజమౌళి ప్రతి సినిమా ఈవెంట్‌లో హీరో ఎంట్రీని చాలా గ్రాండ్‌గా ప్లాన్ చేస్తారన్న విషయం తెలిసిందే. 'వారణాసి' ఈవెంట్‌లోనూ అదే ట్రెండ్‌ను కొనసాగించారు. ఈ సినిమాలో మహేష్ బాబు 'రుద్ర' అనే పాత్రలో నటించబోతున్నాడు. దీంతో దానికి తగ్గట్టుగానే ఆయన స్టేజ్ పైకి నందీశ్వరుడి (ఎద్దు) బొమ్మపై కూర్చొని గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఎద్దుపై పరుగెడుతూ, చేతిలో త్రిశూలం పట్టుకుని మహేష్ బాబు చేసిన ఎంట్రీ అభిమానులకు పూనకాలు తెప్పించింది. సినిమా నేపథ్యానికి తగ్గట్టుగా ఈ ఎంట్రీని ప్లాన్ చేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ ఎంట్రీ తర్వాత మహేష్ బాబు 40–50 అడుగుల ఎత్తులో క్రేన్‌పై నిలబడి అభిమానులకు అభివాదం చేశారు. ఈ మొత్తం ఘట్టం థియేట్రికల్ ఫీల్‌ను ఇచ్చింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## కొరగజ్జ మరో కాంతార కానుందా..?




**–ఫస్ట్ లుక్‌తో సూపర్ హైప్...**

**హైదరాబాద్, నవంబర్16** గ్రామీణ సంస్కృతి, ఆచారాల నేపథ్యంలో సాగే కథతో తెరకెక్కిన కాంతార బాక్సాఫీస్ వద్ద ఏ స్థాయిలో హిట్‌గా నిలిచిందో తెలిసిందే. కన్నడ నాట నుంచి పలు భాషల్లో విడుదలై పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను షేక్ చేసింది. ఇప్పుడు మళ్లీ అలాంటి టచ్ ఇస్తూ శాండల్‌వుడ్ నుంచి మరో సినిమా రాబోతుంది. అదే 'కొరగజ్జ' కన్నడ, మలయాళం, హిందీ, తెలుగు, తమిళ్, తులు భాషల్లో రాబోతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు కబీర్ బేడీ కింగ్ ఆఫ్ ఉదయవరగా కనిపించబోతుండగా.. భవ్య, శృతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. కాంతార సినిమాను గుర్తు చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో లీడ్ క్యారెక్టర్ కొరగజ్జ థీమ్‌ను ప్రతిబింబించేలా సరికొత్త గెటప్‌లో కనిపిస్తూ.. కొరగజ్జ మరో కాంతార కాబోతుందని హింట్ ఇచ్చేస్తుంది. ఈ చిత్రానికి గోపీసుందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ మూవీలోని అన్ని పాటలను డైరెక్టర్ కమ్ రైటర్ సుధీర్ అత్తావర్ రాయడం విశేషం. కర్ణాటక తులునాడులో పూజింపబడే దైవం 'కొరగజ్జ' కథతో ఈ సినిమా రాబోతుంది.సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని త్రివిక్రమ్ సాఫల్య నిర్మిస్తున్నారు. రీసెంట్‌గా కర్ణాటకలోని మంగళూరులో ఆడియో లాంచ్ చేశారని తెలిసిందే. 'కాంతార' తరహాలో గ్రామీణ సంస్కృతి, ఆచారాలు కలబోసిన దైవగాథ ఇదని, ప్రేక్షకుల్లో ఆధ్యాత్మిక భావాలు పెంపొందించేలా ఉంటుందని డైరెక్టర్ సుధీర్ అత్తావర్ క్లారిటీ కూడా ఇచ్చాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com